


# మనం

చిత్తూరు | తిరుపతి | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

4 పేజీలు

బుధవారం 16, అక్టోబరు 2024








# పూతలపట్టు నియోజకవర్గంలో ప్రారంభమైన పల్లె పండుగ వారోత్సవాలు

**జోరు వానను సైతం లెక్క చేయక గ్రామాల్లో పర్యటించిన శాసనసభ్యులు మురళీమోహన్**

**వర్షంలో స్కూటర్ పై పర్యటిస్తూ ప్రజా సమస్యలు తెలుసు మురళీమోహన్**

**సిమెంట్ రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలకు మహర్దశ ఇది ఉమ్మడి ప్రభుత్వ విజయం**

బంగారుపాళ్యం-ఐరాలఅక్టోబర్ 15 మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ లు ఎంతో ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పల్లె పండుగ వారోత్సవాలు మంగళవారం పూతలపట్టు నియోజకవర్గ ఐరాల మండలంలో ఘనంగా ప్రారంభమైంది. జోరు వానలో కూడా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు గ్రామాల్లో ప్రతి ఒక్కరిని పలకరిస్తూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే స్కూటర్లో వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పల్లె పండుగ కార్యక్రమానికి విచ్చేసిన శాసనసభ్యులు మురళీమోహన్ గారికి టిడిపి ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పొలకల పంచాయతీ ఉల్లారవాండ్లపల్లెలో మంగళవారం పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ శ్రీ కలికిరి మురళీమోహన్ గారు 4.40 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించిన సిసి రోడ్లకు, డ్రైనేజీలకు భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం మండలంలోని మొరంపల్లె గ్రామంలో 3.50 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్డును, 35.ఎర్లపల్లె గ్రామంలో 3లక్షల రూపాయలతో వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును, పుత్తరమద్ది గ్రామంలో 2 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును, బొమ్మసముద్రం గ్రామంలో 4 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించిన ఆయన పల్లె పండుగ వారోత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ గారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ 15వ ఆర్థిక సంఘం నిధులు సాధారణ నిధులతో గ్రామాల్లో సిమెంట్ రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలకు మహర్దశ కలిగిందని, గ్రామ పంచాయతీల్లో పల్లె పండుగ వారోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతున్నదని, గత నెలలో జరిగిన గ్రామసభల్లో అభివృద్ధి పనులకు తీర్మానాలు చేసిన నేపథ్యంలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పంచాయతీలకు సిమెంట్ రోడ్లు నిర్మాణం చేపట్టనున్నట్లు వెల్లడించారు. గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు శ్రీకారం చుట్టి పల్లె పండగ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నేపథ్యంలో ప్రతి గ్రామంలో సిమెంట్ రోడ్లకు, డ్రైనేజీ నిర్మాణాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. పంచాయతీల్లో సిమెంట్ రోడ్లు నిర్మాణాలకు స్థానిక నేతలతో అధికారులతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. మంజూరైన పనులను వెంటనే పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేయనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండల అధ్యక్షులు గిరిధర్ బాబు, జిల్లా టిడిపి అధ్యక్షులు సి.ఆర్.రాజన్, సీఈవో రవికుమార్ నాయుడు, ఉపాధి హామీ పీడీ రవి, ఏపిడి సుబ్రహ్మణ్యం, డి ఎల్ డి ఓ రవికుమార్, ఎంపీడీవో ధనలక్ష్మి, ఎమ్మార్వో మహేష్ కుమార్, జడ్పిటిసి సుచిత్ర కన్నా నాయుడు, వైస్ ప్రెసిడెంట్ బత్తెల సురేంద్రనాయుడు, జిల్లా టిడిపి నాయకులు గంగారపు హరిబాబు నాయుడు, చంద్రమౌళి, ఏపీవో సంధ్యారాణి, నాయకులు రమేష్ నాయుడు, కృష్ణ కుమార్, రవి నాయుడు, ధరణి నాయుడు, జనసేన, బిజెపి నాయకులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లా లోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతి,అక్టోబర్15,మనం ప్రతినిధి: అక్టోబర్ 16వ తేది (నేడు) బుధవారం తిరుపతి జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు, జూనియర్ కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.బంగాళా ఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో మరియు వాతావరణ శాఖ, విపత్తు నిర్వహణ శాఖ హెచ్చరికల మేరకు ముందస్తు చర్యల్లో భాగంగా తిరుపతి జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, జూనియర్ కళాశాలలకు ఎయిడెడ్ యాజమాన్యాల కింద నిర్వహిస్తున్న అన్ని పాఠశాలలకు జూనియర్ కళాశాలలకు అక్టోబర్ 16న (నేడు) బుధవారం సెలవు దినముగా ప్రకటిస్తూ, ఈ ఉత్తర్వులను సంబంధిత యాజమాన్యాలన్నీ విధిగా పాటించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో ఆదేశించారు.

## కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా భారత రత్న డా.ఏ.పి.జె అబ్దుల్ కలాం జయంతి'



3

## మరో 48 గంటల పాటు అందరూ అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



నెల్లూరు, మనం న్యూస్: జిల్లాలో మరో 48 గంటల పాటు అందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో గడచిన 24 గంటల్లో 80 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయిందన్నారు. జిల్లాలో 11 మండలాల్లో 100 మిల్లీమీటర్లు పైగా వర్షపాతం నమోదయిందన్నారు. జిల్లాలో భారీ వర్షాల వల్ల ఎక్కడ కూడా ప్రజల ప్రాణ ఆస్తి నష్టం జరగలేదని ఆయన చెప్పారు. జిల్లాలో ప్రజలందరూ కూడా మరో 48 నుండి 72 గంటల పాటు అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. భారతీయ వాతావరణ శాఖ మరో 48 గంటల పాటు భారీ వర్షాలు కురుస్తాయని సూచనల మేరకు ప్రజలందరూ కూడా జాగ్రత్తగా ఉండాలన్నారు. జిల్లాలో భారీ వర్షాలను ఎదుర్కొనేందుకు యంత్రాంగం అంతా కూడా సిద్ధంగా ఉందని ఆయన తెలియజేశారు. జిల్లాలో అధికారులందరూ కూడా పనిచేసే చోటే ఉండాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల ప్రజలను అవసరమైన చోట సురక్షిత ప్రాంతాలకు తరలించామన్నారు.ఇతర లోతట్టు ప్రాంతాల్లో ప్రజలను తరలించడానికి సిద్ధంగా ఉన్నామని ఆయన చెప్పారు. జిల్లాలో కావలి, ఆత్మకూరు, సంగం మండలాలలో తుఫాను పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పునరావాస కేంద్రాలలో ప్రజలకు ఆహారం, త్రాగునీరు, పాలు అన్ని రకాల సౌకర్యాలు అందించడానికి తీసుకున్నామని ఆయన చెప్పారు. తుఫాను నేపథ్యంలో కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేశామన్నారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు సహాయం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు. జిల్లాలో సోమశిల జలాశయం 78 టీఎంసీల సామర్థ్యం ఉందని ,ప్రస్తుతం 52 టీఎంసీ లు వున్నాయని ,వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బంది లేదని ఆయన తెలియజేశారు.

## ఎటు చూసినా వరద నీరే

**వాహనదారులకు తప్పని తిప్పలే**



నెల్లూరు, మనం న్యూస్, (కార్పొరేషన్): నగరవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు నగరం లోని పలు రోడ్లు జలమయంగా మారాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. ముఖ్యంగా నగరంలోని పొదలకూరు రోడ్డు ప్రాంతం నుంచి బట్వాడి పాలెం రోడ్డు వరకు వర్షపు నీటితో ప్రజలు తీవ్ర అవస్థలు పడ్డారు. ఒకపక్క గుంటలు, మరోపక్క వర్షపు నీటితో ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. పద్మావతి సెంటర్, డీకే డబ్ల్యూ కాలేజీ సమీపంలో వర్షపు నీరు నిలిచిపోయి వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. అదేవిధంగా పొట్టే పాలెం రోడ్డు వర్షం వల్ల దుర్భరంగా మారింది. ఎటు చూసినా వర్షపు నీటితో రోడ్డంతా జలమయంగా మారింది. అధికారులు రోడ్లపై నిలిచిన వర్షపు నీరు లేకుండా చేయకపోవడంతో దెబ్బతిన్న పొదలకూరు రోడ్డు నుంచి పొట్టే పాలెం ప్రాంతం వరకు రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షపు నీరు గుంటల్లో చేరి ఒకపక్క జోరు వర్షంలో ప్రజలు పడ్డ అవస్థలు వర్ణాతితం. ఈ ప్రాంతాల్లో ఎక్కడ కూడా వర్షం వల్ల నిలిచేందుకు ఒక్క షెల్టర్ కూడా లేకపోవడం విశేషం. దీంతో వర్షంలో తడుస్తూ వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. మరో పక్క రోడ్లు వేసిన అధికారులు వర్షపు నీరు సాఫీగా పోయే విధంగా కాలవలు ఏర్పాటు చేయకపోవడంతో ఆ నీరు రోడ్లపైనే నిలిచిపోయి ప్రజలు వర్షం వచ్చిన ప్రతిసారి ఇబ్బందులు పడుతూనే ఉన్నారు.

## ముసునూరు పునరావాస కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం

**వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాం**

**తహసిల్దార్ శ్రావణ్ కుమార్**




కావలి, మనం న్యూస్, అక్టోబరు 15: తుఫాను ప్రభావిత ప్రాంతాలైన కావలి రూరల్, పట్టణ పరిసర ప్రాంత ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు కావలి తహసిల్దార్ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం పట్టణ పరిధిలోని ముసునూరు జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో తుఫాను మునక ప్రాంత బాధితులకు పునరావాస కేంద్రం ఏర్పాటు చేసి, పలు ప్రాంతాల ప్రజలను ఆ కేంద్రంలో ఉంచారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ప్రత్యేక చొరవ చేపట్టి అధికారులను, సిబ్బందిని, వైద్యాధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ముసునూరు మర్రిచెట్టు ఎస్టీ కాలనీ ప్రజలను పునరావాస కేంద్రానికి తరలించామన్నారు. వీరందరికీ ప్రత్యేక ఏర్పాట్లు చేసి, తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వెంగళరావు నగర్ అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం వైద్యాధికారిని డాక్టర్ రమ్య ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సేవలు అందించడం జరిగింది. ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముసునూరు - 1, ముసునూరు - 2, బాలకృష్ణారెడ్డి నగర్ వార్డుల సచివాలయంల వైద్య సిబ్బందితో ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. అలాగే తగు జాగ్రత్తలు ప్రజలకు అందించడం జరిగిందని వైద్యాధికారిని డాక్టర్ రమ్య పేర్కొన్నారు. కావలి మండలం, పట్టణ ప్రాంత ప్రజలంతా తగు జాగ్రత్తలు చేపట్టాలని అవసరం మేరకే ఇళ్లలో నుండి బయటికి రావాలని, లేనిపక్షంలో తుఫాను ప్రభావం తగ్గేంతవరకు ఎవరు బయటకు తిరగవద్దు అని తహసిల్దార్ సూచించారు. ముఖ్యంగా తీర ప్రాంతంలో మత్స్యకార ప్రాంత ప్రజలు తగు జాగ్రత్తలు చేపట్టాలని ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాల్లో ఉండాలి అన్నారు. అలాగే అధికారులంతా ఆయా గ్రామాల్లో, ఆయా సచివాలయాల్లో తగు చర్యలు చేపట్టే విధంగా సంబంధిత అధికారులు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. తుఫాను తీరం దాటే అంతవరకు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని ఆయా రకాలైనటువంటి కుటుంబ అవసరాలకు సరిపడ వస్తువులను ముందుగానే సమకూర్చుకొని, విద్యుత్ సౌకర్యం ఉన్న సమయంలోనే అన్ని సమకూర్చుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## పునరావాస కేంద్రాలను పరిశీలించిన ఆర్డీఓ వంశీ కృష్ణ




**అధికారులకు తగు సూచనలు చేసిన వైనం**



కావలి, మనం న్యూస్, అక్టోబరు 15: తుఫాను ప్రభావిత ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టి లోతట్టు ప్రాంత ప్రజల ను పునరావాస కేంద్రాలకు తరలించగా, వారిని కావలి ఆర్డీఓ వంశీకృష్ణ మంగళవారం తనికి చేశారు. మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్ ఆయన వెంట అన్నారు. సందర్భంగా కమిషనర్ శ్రవణ్ కుమార్ మాట్లాడారు. కావలి పురపాలక సంఘ పరిధిలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలైనటువంటి ముసునూరు వద్ద గల మర్రిచెట్టు ఎస్టీ కాలనీ, అలాగే మందాటి చెరువు వద్ద నివశిస్తున్న ప్రజలను ముసునూరు జిల్లాపరిషత్ హైస్కూలు, అలాగే రామమూర్తి పేట మున్సిపల్ స్కూలు నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రమునకు తరలించడం జరిగినది. అదే విధముగా వైకుంతపురం ప్రాంతంలోని కావలి పెద్ద చెరువు వద్ద ఉన్న శివరామ సుబ్బయ్య కాలనీ ప్రజలను వైకుంతపురం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రమునకు తరలించడం జరిగినదని మున్సిపల్ కమిషనర్ శ్రవణ్ కుమార్ తెలిపారు. అదే విధముగా పై తెలిపినటువంటి రెండు ప్రాంతాలలో కావలి పురపాలక సంఘ కమీషనరు వారి సిబ్బందితో లోతట్లు ప్రాంతాలుగా గుర్తించిన ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు. ఆయా పునరావాస కేంద్రాల వద్ద ఉచిత ప్రథమ చికిత్స శిబిరాలు ఏర్పాటు చేయడం ఉచిత మందులు పంపిణీ చేశారు అని తెలిపారు. మరియు వారికి అవసరమైనటువంటి ఆహారము మరియు త్రాగునీరు అందించడం జరిగినదని తెలిపారు.

# పెండింగ్ భూసేకరణ పనుల పురోగతి వేగవంతం చేస్తాం

**తిరుపతి జిల్లాలో నడికుడి శ్రీకాళహస్తి మధ్య రైల్వే లైను కు సంబంధించిన భూసేకరణ: జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతిటౌన్,అక్టోబర్15,మనం ప్రతినిధి: కేంద్ర ప్రభుత్వ ప్రగతి కార్యక్రమం పనుల పురోగతిపై ముఖ్యమంత్రి కార్యదర్శి ప్రద్యుమ్న గారు కేంద్ర రైల్వే శాఖ ఉన్నతాధికారులు, ప్రిన్సిపల్ సెక్రెటరీ రవాణా మరియు ఆర్ అండ్ బి కాంతిలాల్ దండే లతో కలిసి పలు జిల్లాల కలెక్టర్లు, జెసిలతో మరియు సంబంధిత అధికారులతో వర్చువల్ విధానంలో మంగళవారం మధ్యాహ్నం సమీక్ష నిర్వహించగా నడికుడి శ్రీకాళహస్తి మధ్య రైల్వే లైను కు సంబంధించిన పెండింగ్ పనుల పురోగతిపై తిరుపతి జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్, జెసి శుభం బన్సల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం కార్యదర్శికి కలెక్టర్ వివరిస్తూ తిరుపతి జిల్లాలో నడికుడి శ్రీకాళహస్తి మధ్య రైల్వే లైను కు సంబంధించిన పెండింగ్ లో ఉన్న సుమారు 182 ఎకరాల డికేటి భూములకు సంబంధించిన పెండింగ్ అవార్డు పాసింగ్ త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. అలాగే తిరుపతి బైపాస్ పెండింగ్ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పురోగతి సాధిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ పెండింగ్ పనులను వేగవంతం చేయాలని సూచిస్తూ, పెండింగ్ నిధులపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు కలెక్టరేట్ భూ సేకరణ డిటి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీ నందు
# ఐఐటీ తదితర సబ్జెక్ట్ నిపుణుల సలహాలు సూచనలు

**జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్**



తిరుపతి, అక్టోబర్ 15: స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ తయారీ నేపథ్యంలో జిల్లా గ్రోత్ రేట్ 15 శాతం పైన ఉండేలా గ్రోత్ ఇంజన్లతో ఆచరణాత్మక జిల్లా ప్రణాళికలు తయారీలో ఐఐటీ తిరుపతి మరియు పలువురు సబ్జెక్ట్ నిష్ణాతుల సలహాలు సూచనలు ఎంతగానో ఉపయోగ పడతాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు.

మంగళవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ నుండి ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ మరియు సబ్జెక్ట్ నిపుణులతో స్వర్ణాంధ్ర 2047 తిరుపతి జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీ, పలు అంశాలపై వర్చువల్ విధానంలో కలెక్టర్ గారు జెసి శుభం బన్సల్ మరియు సంబంధిత అధికారులతో కలిసి చర్చించారు. జిల్లా గ్రోత్ రేట్ 15 శాతానికి తగ్గకుండా మన జిల్లా పొటెన్షియల్ గ్రోత్ రేట్ ఉండేలా పలు అంశాలపైన పర్యాటక మరియు ఆతిథ్య రంగం, విద్యా, పరిశ్రమలు, మ్యాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్ ప్రమోషన్, ఎలక్ట్రానిక్ హబ్ గా, ఇన్ఫ్రాస్ట్రక్చర్ తదితర అంశాలపై పూర్తి స్థాయిలో ఆచరణాత్మక జిల్లా విజన్ డాక్యుమెంట్ తయారీకి వారి సూచనలు ఎంతగానో దోహదం చేస్తాయని కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని పలు కేటగిరీలకు చెందిన ప్రజానీకం స్వర్ణాంధ్ర 2047 సంబంధించి సుమారు 70 వేలకు పైగా ఫీడ్బ్యాక్ పంపడం జరిగిందని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా ప్రణాళికా అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి, జోనల్ మేనేజర్ ఏపీఐఐసి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# సమస్యలకు నిలయంగా పెద్ద కన్నలి బీసీ కాలనీ చినుకు పడితే చిత్తడే...



'పల్లె పండగ వారఉత్సవాలలో" నైనా పరిష్కారం లభించే నా...? పట్టించుకోని సంబంధిత అధికారులు తొట్టంబేడు, తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి పంచాయతీ లోని బీసీ కాలనీ సమస్యలకు నిలయంగా మారింది. గతంలో బీసీ కాలనీ కు సీసీ రోడ్డు మంజూర అయింది. అప్పటి కాంట్రాక్టర్ సుమారు ఒక కిలోమీటర్ దూరం ఉన్న సిసి రోడ్లు అటువైపు ఇటువైపు వేసి మధ్యలో సగభాగం వదిలేశారు. గ్రామపంచాయతీలో విద్యుత్ సబ్ స్టేషన్ ఉండటంతో నిత్యం భారీ వాహనాలు వస్తూ పోతూ ఉంటాయి. రైతులు పొలం పనులు చేసుకునేందుకు ఈ రోడ్డు మార్గం ద్వారానే వెళ్లాల్సి ఉంది. చినుకు పడితే మట్టి రోడ్డు చిత్తడి చిత్తడి గా మారి వాహనదారులు గ్రామానికి వెళ్లాలంటే చుక్కలు కనిపిస్తున్నాయి. మట్టిరోడ్డు గుంతల్లో పడి పలువురు గాయాల పాలవుతున్నారు. గ్రామానికి సమీపంలోనే ఆరు రోడ్లతో జాతీయ రహదారిని నిర్మించారు. జాతీయ రహదారి చేరుకోవాలంటే ఈ రోడ్డు మార్గం ద్వారానే వెళ్లాల్సి ఉంది. పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, కూలి పనులకు వెళ్లే కార్మికులు, వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది. పెద్ద కన్నలి పంచాయతీలోని బీసీ కాలనీ, ఎస్టీ కాలనీ, హరిజనవాడ, గ్రామంలోనూ మురికి కాలువలు పూర్తిగా లేవు. తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయకపోవడంతో ఈ నీటిని త్రాగుతున్న ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. గ్రామంలో పారిశుద్ధ్యం పూర్తిగా లోపించింది. ఇటీవల విద్యుత్ బల్బులు ఏర్పాటు చేసినప్పటికీ కొన్ని బల్బులు వెలగడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. 'పల్లె పండగ, వారోత్సవాలలోనైనా గ్రామంలో సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు.

# వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశాం.

**అందుబాటులో 30 మంది డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది**

**అంటురోగాలు రాకుండా అన్ని చర్యలు చేపట్టాం.**

**క్లోరినేషన్ , నీటి సాంద్రత పరీక్షలు చేస్తున్నాం: కమిషనర్ ఎన్.మౌర్య**



తుఫాన్ ప్రభావంతో నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని, అందరూ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉన్నారని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనంతో కురుస్తున్న వర్షాలకు ప్రత్యామ్నాయంగా చేసిన ఏర్పాట్లు గురించి మంగళవారం కమిషనర్ ఎన్.మౌర్య విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో రానున్న మూడు రోజులు తీవ్ర వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఈ వర్షాలకు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు వచ్చినా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. మురుగునీటి కాలువలు పొంగి పొర్లకుండా ఎక్కడిక్కడ చెత్త తొలగిస్తున్నామని అన్నారు. డ్రైనేజీ, కాలువలు పొంగినా, వర్షాల వలన ఎటువంటి ఇబ్బందులు ఉన్న హెల్ప్ లైన్ 0877 2256766 కి ఫిర్యాదు చేయచ్చునని అన్నారు. వర్షపు నీరు ఎక్కువగా నిలిచే ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాల్లో ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని అన్నారు. ఎక్కడైనా కాలనీల్లో , ఇండ్లలో నీరు ఎక్కువగా చేరితే పంపింగ్ చేయడానికి మోటార్లతో సిద్ధంగా ఉన్నామని అన్నారు. మ్యాన్ హొల్స్ ఉన్న దగ్గర తగు జాగ్రత్తలు తీసుకున్నామని అన్నారు. ప్రజలకు అంటురోగాలు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టిన వెంటనే బ్లీచింగ్ చేస్తామని అన్నారు. త్రాగునీటి శుభ్రత విషయంలో చర్యలు చేపట్టామని, ఎప్పటికప్పుడు క్లోరినేషన్, నీటి సాంద్రత పరీక్షలు చేస్తున్నామని అన్నారు. శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో ఉన్న వారు తమకు సమాచారం అందిస్తే పునరావాస కేంద్రాలకు తరలిస్తామని అన్నారు. చెట్లు పడిపోయే స్థితిలో ఉన్నా తమకు సమాచారం అందించాలని అన్నారు. కాలువలు, డ్రైనేజ్ లపై అక్రమ నిర్మాణాలు చేయడం వల్లే ఎక్కువగా నీరు రోడ్లపైకి వస్తున్నాయని అన్నారు. ఇటువంటి నిర్మాణాల తొలగింపుకు చర్యలు చేపడతామని అన్నారు. నీరు ఎక్కడైనా ఆగినా వాటిలో దోమలు లార్వా వృద్ధి చెందకుండా చేసేందుకు ఆయిల్ బాల్స్ సిద్ధం చేశామని అన్నారు. దోమలు నివారణకు అన్ని వార్డుల్లో స్ప్రేయింగ్, ఫాగింగ్ చేస్తున్నామని అన్నారు. ఎటువంటి కఠిన పరిస్థితులనైనా సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు సాయం అందించేందుకు 30 మంది తో కూడిన ఎన్ డి.ఆర్.ఎఫ్ సిబ్బంది అందుబాటులో ఉన్నారని తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉన్నారని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమకు సమాచారం ఇస్తే వెంటనే వచ్చి సాయం అందిస్తామని చెప్పారు.

## ఎటువంటి ప్రాణం నష్టం, ఆస్తి నష్టం జరగకుండా జిల్లా యంత్రాంగం
# ఎలాంటి విపత్తునైన ఎదుర్కొనేందుకు సన్నద్ధం

**బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దు**

**కాజ్వేలు,వంకలలో నీరు ప్రవహిస్తున్న సమయంలో ఎవరు దాటే ప్రయత్నం చేయవద్దు**

**జిల్లా కలెక్టరేట్ లో మరియు మండల,డివిజన్, జిల్లా స్థాయిలో సైక్లోన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు**

**జిల్లా కలెక్టరేట్ సైక్లోన్ కంట్రోల్ రూమ్ నెంబర్: 0877-2236007**

**జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్**



తిరుపతిటౌన్,అక్టోబర్15,మనం ప్రతినిధి : బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడనం వల్ల తిరుపతి జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు ప్రయాణాలు చేయవద్దని, కాజ్వేలపై నీరు ప్రవహిస్తున్న సందర్భంలో పొరపాటున కూడా దాటరాదనీ, జిల్లా యంత్రాంగం అంతా కూడా ఎటువంటి ఆస్తి నష్టం, మానవ, పశు ప్రాణ నష్టం జరగకుండా అన్ని రకాల చర్యలు చేపట్టి ఎలాంటి విపత్కర పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలుపుతూ జిల్లా కేంద్రంలో, డివిజన్, మండల కేంద్రాల్లో కంట్రోల్ రూం లు ఏర్పాటు చేసామని, సంబంధిత అధికారులు వారి పరిధిలోని గ్రామాలలో, పట్టణాలలో పర్యటించి డ్రెయిన్లు ఎక్కడైనా బ్లాక్ అయిన వాటిని క్లియర్ చేయడం, ప్రజలను అప్రమత్తం చేయడం జరిగిందని, కోస్తా తీర ప్రాంతాల్లో మత్స్యకారులను అప్రమత్తం చేసి సముద్రంలోకి వేటకు వెళ్లకుండా పర్యవేక్షిస్తున్నామని అన్నారు. అధికారులందరూ 24/7 వారి ప్రధాన కార్యస్థానం నందు అందుబాటులో ఉండాలని తెలిపారు. రాబోయే రెండు మూడు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ సూచనలను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించి అప్రమత్తం చేయాలని సూచించారు. కోస్తా తీర ప్రాంతాలైన గూడూరు డివిజన్ కోట, చిల్లకూరు, వాకాడు మండలాలు, సూళ్లూరుపేట డివిజన్ నందు తడ తదితర మండలాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టామని, నిత్యావసర సరుకులు తగినంత అందుబాటులో అన్ని మండలాలలో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.

చెరువులు, కాలువల వెంబడి అధికారులు పర్యటించి కరకట్టలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.

ఎస్డిఆర్ఎఫ్ బృందాలను గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం నందు అందుబాటులో ఉంచామని తెలిపారు. కాజ్ వే లపై నీరు ప్రవహిస్తుంటే దాటడానికి అనుమతించరాదని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పోలీస్, ఆర్ అండ్ బి పంచాయితీ రాజ్ సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ఎలాంటి విపత్తును అయినా ఎదుర్కునేందుకు అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామని, భారీ వర్షాల నేపథ్యం లో తిరుపతి జిల్లా కలెక్టరేట్ లో మరియు మండల, డివిజన్, జిల్లా స్థాయిలో సైక్లోన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడమైనదని ఏదైనా సహాయం, సమాచారం కోసం క్రింది నంబర్లను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు.

కలెక్టరేట్ తుఫాను కంట్రోల్ రూమ్ నెంబర్: 0877-2236007 గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 8624252807 సూళ్లూరుపేట ఆర్ డి ఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 8623295345 తిరుపతి ఆర్ డి ఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 7032157040 శ్రీకాళహస్తి ఆర్ డి ఓ కార్యాలయం-కంట్రోల్ రూమ్ నెం: 9966524952




# వైకల్యాలపై అవగాహన ర్యాలీ.

చంద్రగిరి అక్టోబర్ 15 మనం న్యూస్ : నిర్దిష్ట అభ్యాస వైకల్యాలపై భవిత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ పద్మావతి జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట రమణారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యలో వెనుకబడిన వారిలోని లోపాలను వివరించారు. ఐదు రకాల లోపాలను వివరించిన ఆయన వైఫల్యాలను ప్రత్యేక శిక్షణ ద్వారా అధికమించవచ్చని అన్నారు. ఎందుకు అనంతరం విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐ ఈ డి ఎస్ ఎస్ ఉపాధ్యాయులు కె. ఉదయ్ కుమార్, భవిత ఉపాధ్యాయులు ఎస్ శ్యామలాదేవి, ఎస్ వెంకట రాజేశ్వరీ, విద్యార్థుల వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

**జి జే ఎమ్ ట్రస్ట్ చైర్మన్ చెన్నకేశవులు నాయుడు..**

గుడిపాల అక్టోబర్ 15 మనం న్యూస్ . తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వర్షాలు ఎక్కువగా కురుస్తున్నందున మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిజేఎం ట్రస్ట్ చైర్మన్ చిత్తూరు ఎమ్మెల్యే తండ్రి చెన్నకేశవ నాయుడు అన్నారు మంగళవారం గుడిపాల తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి ఎంపీడీవో శివరాజన్ లతో ఆయన సమావేశం అయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తీవ్ర వర్షాలు నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉంటూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు అదేవిధంగా జడ్పీ ఉన్నత పాఠశాలను పునరావాస కేంద్రంగా ఏర్పాటు చేయాలని దానికి పూర్తి సహాయ సహకారాలు ట్రస్ట్ ద్వారా అందించడం జరుగుతుందని తెలిపారు కార్యక్రమంలో టిడిపి నాయకులు అయ్యప్ప సెల్వం హేమాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ సెంట్రల్ రైల్వే తో వర్చువల్ లో తిరుపతి కలెక్టర్ సమీక్ష




తిరుపతిటౌన్, అక్టోబర్ 15,మనం ప్రతినిధి: తిరుపతి కాట్పాడి రైల్వే ట్రాక్ డబుల్ లైన్ నూతన ప్రాజెక్ట్ అమలులో భాగంగా తిరుపతి జిల్లాలో తిరుపతి నుండి పాకాల రైల్వే ట్రాక్ డబుల్ లైన్ 45 కి.మీ లు చేపట్టడానికి పాకాల, చంద్రగిరి, తిరుపతి రూరల్ పరిధిలో సుమారు 37 ఎకరాల భూసేకరణ చేపట్టడానికి చర్యలు చేపట్టాలని సౌత్ సెంట్రల్ రైల్వేస్, సికింద్రాబాద్ వారు వర్చువల్ విధానంలో మంగళవారం పాల్గొని సూచించగా ఆ మేరకు చర్యలు తీసుకుంటామని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. కలెక్టర్ తో పాటు జెసి శుభం బన్సల్ కూడా వారితో పాటు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ జి - సెక్షన్ డిటి భాస్కర్ పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండండి

**తహసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్.**



బంగారుపాళ్యం అక్టోబర్ 15. మనం న్యూస్: చిత్తూరు జిల్లా,బంగారుపాళ్యం మండలంలో భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు కురిసే సమయంలో ప్రజలు ఇంటికే పరిమితం కావాలని అనవసర ప్రయాణాలకు దూరంగా ఉండాలన్నారు. వాగులు, వంకలు,చెరువులు వద్దకు ఎవరు వెళ్లరాదని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సురక్షిత ప్రాంతంలో ఉండాలన్నారు. రెవిన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులోనే ఉంటారన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజలు తమకు ఏవైన సమస్యలు ఉంటే చెప్పుకోవడానికి సహాయం కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కంట్రోల్ రూమ్ నెంబర్ 9491077127.

## అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న నలుగురు అరెస్ట్

**డిఎస్పీ పార్థసారథి**



కుప్పం అక్టోబర్ 15 మనం న్యూస్: రామకుప్పం మండలం సంబంధించిగంజాయి సేవిస్తున్న ఇద్దరినీ రూరల్ సీఐ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో దాడులు చేసి అరెస్ట్ చేశారని డిఎస్పీ పార్థసారథి తెలిపారు. కుప్పం డిఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ,గుండిశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఆదికేశవులు, లోకేష్ లను అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. సుమారు 25 కేజీల గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని, నలుగురిని అరెస్ట్ చేశామని తెలిపారు. రామకుప్పం మండలంలోని 84 పెద్దురూ గ్రామంలో ధనరాజ్, అంజప్ప అనే వ్యక్తులు అక్రమంగా గంజాయి సాగు చేస్తున్నారన్నారు. అంజప్ప, ధనరాజ్ లు లోకేష్, ఆదికేశవుల ద్వారా ఇతరులకు గంజాయిని విక్రయించేవారన్నారు. అక్రమంగా గంజాయి సాగు చేస్తూ, విక్రయిస్తున్న నలుగురిని అరెస్ట్ చేశామని తెలిపారు. ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని డిఎస్పీ పార్థసారథి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ లు నరేష్, శ్రీనివాసులు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు రహిత పాఠశాలగా ఊరందూరు ఉన్నత పాఠశాల ప్రకటన.

**ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి వెల్లడి.**



ఊరందూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు అందరూ కలిసి గ్రామంలోని ప్రతి దుకాణాన్ని సందర్శించినారు. 18 సంవత్సరాలలోపు వారికి మరియు విద్యార్థులకు పొగాకు సంబంధ ఉత్పత్తులను విక్రయించకూడదని, గుట్కాలు, సిగరెట్లు, బీడీలు, పాన్ పరాగ్ వంటివి పాఠశాలకు 200 మీటర్ల దూరంలో అమ్మ రాదని తెలియజేయడం జరిగింది. అదేవిధంగా మాదకద్రవ్యాలకు, మత్తు పానీయాలకు విద్యార్థులను దూరంగా ఉంచేలా కృషి చేయాలని తెలియజేశారు. విద్యార్థులకు ఎట్టి పరిస్థితుల్లో వాటిని విక్రయించకుండా ఉండాలని సూచించడం జరిగింది. ప్రతి దుకాణదారికి నోటీసు అందించడం జరిగినది. అలా విక్రయించినట్లు తెలిస్తే ప్రభుత్వానికి తెలియజేయునట్లు వారిపై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు రాజకుమారి తెలియజేశారు. దుకాణదారులందరూ కూడా దీనిపై సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల సురేష్, శాంతి, మురళి, రమేష్ రెడ్డి, సుమతి, రజియా, మురళి, శ్రీనివాసులు, మల్లికార్జున మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో నోట్లు కంటే నాణేలు పదిలం

**వ్యాపారస్తులకు పది రూపాయల నాణ్యాలు వినియోగం పై అవగాహన**




తిరుపతి 16 అక్టోబర్, 2024: రూ.10 నాణెం చెల్లుబాటు అవుతుందని ఆర్బిఐ అధికారికంగా ప్రకటించిందని అని యూనియన్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ సయ్యద్ రఫిక్ అలీ, అసిస్టెంట్ మేనేజర్ దోనేంపూడి పార్థసారథి మంగళవారం బేరి వీధిలోని బ్యాంకు ఆవరణలో కొంతమంది చిల్లర వ్యాపారస్తులకు తెలిపారు. తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాలు సూచనలు మేరకు కొంతమంది వ్యాపారస్తులకు ?10 నాణ్యాలను అందజేశారు. 10 నాణెం చెల్లుబాటుపై స్పష్టత ఇస్తూ వాటిని అందరూ విరివిగా వాడాలని కోరారు. వర్షాకాలంలో నోట్లు కంటే నాణ్యాలు పదిలమన్నారు. ?10 నాణేలను అన్ని రకాల లావా దేవీలకు ఉపయోగించుకోవచ్చుని, ఎటువంటి ఆంక్షలు లేవని తెలిపారు.

## అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శం





పుంగనూరు అక్టోబర్ 15 మనం న్యూస్ : భారత మాజీ రాష్ట్రపతి దివంగత ఏపీజే అబ్దుల్ కలాం ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలి. ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు అయుబ్ ఖాన్, చిత్తూరు జిల్లా పుంగనూరు పట్టణంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించి. ఏరియా ఆసుపత్రి నందు రోగులకు పండ్లు పంపిణీ చేశారు .ఈ కార్యక్రమంలో బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బి, నరసింహులు, రిటైర్డ్ డిఎస్పి సుకుమార్ బాబు, ఏరియా ఆసుపత్రి వైద్యాధికారి మధుసూదన్ చారి. బిజెపి పట్టణ అధ్యక్షులు మఠం బాబు, నాగరాజ, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎగువ తడక ర పంచాయతీలో బాపి నాయుడు పల్లి గ్రామంలో సిసి రోడ్డు ప్రారం బించారు

### సర్పంచ్ హరి మాజీ ఎంపీటీసీ గోవిందయ్య



బంగారుపాలెం అక్టోబర్ 15 మనం న్యూస్. పూతలపట్టు నియోజవర్గం తవణంపల్లి మండలం ఎగువ తడకర గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచి హరి. ఎంపీటీసీ గోవిందయ్య. రాష్ట్ర ప్రభుత్వం నిధులు కింద సీసీ రోడ్డును భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక సర్పంచి హరి మాట్లాడుతూ 5 లక్షల రూపాయలు సిసి రోడ్డు కు భూమి పూజ ఈ కార్యక్రమంలోఎంపీడీవో రెడ్డి ప్రసాద్ ఎన్ ఆర్ జి ఎస్ ఏ పి యం లలిత ఇంజనీరింగ్ అసిస్టెంట్ చందు పంచాయతీ సెక్రటరీ రజిని గ్రామస్తులు పాల్గొన్నారు

## పల్లె పండుగ అనే కార్యక్రమం

### ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు

### జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి .ఎం థామస్ ఆదేశాల మేరకు



(వెదురు కుప్పం: మనం న్యూస్ అక్టోబర్ 15): వెదురు కుప్పం మండలం తిరుమలయ్య పల్లి పంచాయితీ కొండ క్రింద పల్లి గ్రామములో పల్లె పండుగ అనే కార్యక్రమంలో సీసీ రోడ్డు భూమి పూజ ప్రారంభోత్సవం తెలుగుదేశం పార్టీ నాయకులు బి ఎం రవి యూనిట్ ఇంచార్జ్ నియోజకవర్గ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ బూత్ కమిటీ కన్వీనర్ శంకరయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు స్థానిక సర్పంచ్ భారతి చిన్నస్వామి మాజీ సర్పంచ్ మొగిలయ్య, బూత్ కమిటీ కన్వీనర్లు సి రాజగోపాల్, చిరంజీవి నాయుడు, డి జై చంద్ర, జానకిరామ రెడ్డి, రెడ్డప్ప రెడ్డి, ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ ఢిల్లీ బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు అదేవిధంగా కొండ క్రింద పల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ పరిపాలన పై అవగాహన సదస్సు



చౌడేపల్లి అక్టోబర్ 15 మనం న్యూస్: పంచాయతీల పరిపాలన అభివృద్ధిపై స్థానిక మండల పరిపాలన భవనంలో ఉప సర్పంచులు వార్డు సభ్యులు కార్యదర్శులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఈ ఓ ఆర్ డి కృష్ణవేణి ప్రసంగిస్తూ అందరం బాధ్యతాయుతంగా పనిచేసే పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు ప్రతి మూడు నెలలకు ఒకసారి పంచాయతీల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి అవసరమైన పనులను గుర్తించాలన్నారు ప్రజా సమస్యలు పల్లె అభివృద్ధిపై ఎప్పటికప్పుడు స్పందించాలన్నారు ముఖ్యంగా మంచినీటి సరఫరా పారిశుధ్యం పై దృష్టి సారించాలన్నారు పంచాయతీలకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మండలములోని ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మేకలచిన్నేపల్లికి చెందిన వృద్ధుడు అదృశ్యం



చౌడేపల్లి అక్టోబర్ 15: చౌడేపల్లి మండలం శెట్టిపేట పంచాయితీ మేకలచిన్నేపల్లి కి చెందిన ఓ వృద్ధుడు అదృశ్యమైన సంఘటన వెలుగు చూసింది కుటుంబ సభ్యుడు కొండూరు తిరుమలరాజు కథనం మేరకు... మేకలచిన్నేపల్లి కి చెందిన కొండూరు వెంకటరాజు( 73 ) వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నాడు ఈ క్రమంలో ఆగస్టు 28న చౌడేపల్లికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి రాలేదు మరల ఆగస్టు 30న తాను ఢిల్లీలో ఉన్నానంటూ వేరొకరి ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చాడని వెంటనే ఇంటికి వస్తున్నానని తెలిపాడని అతని కుమారుడు తిరుమల రాజు తెలిపారు అయితే తాము ఢిల్లీ నుంచి మదనపల్లి తిరుపతి రేణిగుంట పాకాల హైదరాబాదు తదితర రైల్వే స్టేషన్లలో చూసినప్పటికీ తన తండ్రి కనిపించలేదు అన్నాడు అంతేకాకుండా బంధువులు స్నేహితులు తెలిసిన చోట్ల వీడికిన ఫలితం లేకపోయింది అన్నారు చేసేదిలేక స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తిరుమల రాజు తెలిపాడు ఎవరికైనా తన తండ్రి ఆచూకీ తెలిస్తే 7483007414 నెంబర్ కు సమాచారం ఇవ్వాలని వారికి తగిన పారితోషికం ఇస్తామని వారు తెలిపారు

# కుప్పం మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారికి ఘన నివాళి





కుప్పంఅక్టోబర్ 15 మనం న్యూస్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల కుప్పం నందు ఏపీజే అబ్దుల్ కలాం జన్మదినాన్ని పురస్కరించుకొని నిర్వహించే ప్రపంచ విద్యార్థి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రదీప్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అతి నిరుపేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం పేదరికాన్ని అనుభవిస్తూ ఉన్నత విద్యను అభ్యసించి దేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి పదవిని అలంకరించి తన పదవికే వన్నె తెచ్చారు. సైన్స్ రంగంలో తాను సాధించిన విప్లవాత్మకమైన ఫలితాలు ప్రపంచ దేశాలకు భారత దేశ గొప్పతనాన్ని తెలియజేసేలా చేశారు. అలాగే కళాశాల ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా సి రాజ్యలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు తమకు కలిగే సందేహాలను నివృత్తి చేసుకోవడంలో అధ్యాపకుడిగా తను మరణించే సమయం వరకు అధ్యాపక వృత్తికే వన్నెతెచ్చిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి కలాం గారని కొనియాడారు. అలాగే తెలుగు విభాగాధిపతి డా. ఏ చంద్రబాబు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వినూత్నమైన ప్రతిభ కనబరిచి మిస్సైల్ మ్యాన్ గా భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగాన్ని అత్యున్నత స్థాయికి తెచ్చిన గొప్ప మహోన్నతమైన వ్యక్తి కలాం గారని తెలియజేస్తూ విద్యార్థులందరూ అబ్దుల్ కలాం గారిని స్ఫూర్తిగా తీసుకొని వినూత్నమైన విద్యా విధానాన్ని అభ్యసిస్తూ జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హితువు పలికారు ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సుదర్శనం, డా గొర్రెల నాగరాజు, డి ఈశ్వరా చారి, సి శ్రీనివాసులు, బి పి సుబ్రమణ్యం, సోమశేఖర్, ఆర్ నాగరాజు, బాలకృష్ణ తదితర అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని కలాం గారికి నివాళులు అర్పించి విజయవంతం చేయడం జరిగింది.

### కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో

# ఘనంగా భారత రత్న డా.ఏ.పి.జె అబ్దుల్ కలాం జయంతి’





కుప్పం అక్టోబర్ 15 మనం న్యూస్: కుప్పం ఇంజనీరింగ్ కాలేజీ లో ఎన్ ఎస్ ఎస్ విభాగం అద్వర్యం లో ‘భారతదేశ క్షిపణి పితామహుడు, భారత రత్న డా ఏ.పి.జె అబ్దుల్ కలాం జయంతి’ ని అక్టోబర్ 15 న ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డా.%వా% .సుధాకరబాబు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలు అందించిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయం అని సామాన్య కుటుంబంలో జన్మించి రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి అబ్దుల్ కలాం అని ‘మిస్సైల్ మ్యాన్’గా భారత సాంకేతిక సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప ప్రజ్ఞాశాలి అని రాష్ట్రపతి వంటి అత్యున్నత పదవిలోనూ ఆయన నిరాండబరమైన జీవితాన్ని గడిపి అందరికీ ఆదర్శనీయంగా నిలిచారని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. భాస్కరన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ’ మీరు మీ భవిష్యత్తును మార్చలేరు, కానీ, మీ అలవాట్లను మార్చుకోగలరు, కాబట్టిమీ అలవాట్లుమీ భవిష్యత్తును మారుస్తాయి అనే అబ్దుల్ కలాం మాటలను గుర్తుకు తెచ్చారు. ఈ కార్య క్రమములో ఆర్ అండ్ డి మరియు ఈ సి ఈ విభాగాధిపతి డా. జి ఎన్ .కోదండరామయ్య, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్, జె మాధవన్, ఎం. గంగాధరన్, విభాగాధిపతులు, అధ్యాపకులు, పి ఆర్ ఓ ప్రవీణ్ కుమార్, ఎన్ ఎస్ ఎస్ వాలం టీర్స్, విద్యార్థులు తదితరులుపాల్గొన్నారు.



# పల్లె పండుగ తో ప్రగతి పరుగులు





### ఊరూరా.. వేడుకగా పల్లె పండుగ

### గ్రామాలను అబివృద్ధి బాట పట్టించడానికే పల్లె పండుగ

### ఎమ్మెల్సీ మరియు రాష్ట్ర ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్

కుప్పం అక్టోబర్ 15 మనం న్యూస్: గుడిపల్లి మండలం సంబంధించి పిబి వాదలో పల్లె పండుగ వారోత్సవాలు భాగంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు పాల్గొన్నారు గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన పల్లెపండుగ కార్యక్రమం గ్రామగ్రామాన వేడుకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులతో కలసి ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కింద పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ మరియు రాష్ట్ర ఆర్టీసీ వైస్ చైర్మన్ పి ఎస్ మునిరత్నం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు కూటమిప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లను అభివృద్ధి పనులకు కేటాయించిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని నియోజకవర్గంలో అభివృద్ధి కేటాయించిన నిధుల కంటే కుప్పం నియోజకవర్గ అభివృద్ధికి మూడు రెట్లు నిధులు కేటాయించారాన్నారు గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని అలాంటి గ్రామాలను ఎన్డీఏ ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తారని ధీమా వ్యక్తం చేశారు కుప్పం నియోజకవర్గానికి నారా చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే కాకుంటే కుప్పం అభివృద్ధి చెందేదా అని స్థానిక మహిళలను ప్రశ్నించారు కుప్పం ప్రాంతంలో చదువుకొని పక్క రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేస్తున్నారని రానున్న రోజుల్లో కుప్పంలో పరిశ్రమలు తీసుకువచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు రెండువేల ఎకరాలలో పారిశ్రామిక హక్కును ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరి కి ఆదాయం పెంచే విధంగా అడుగులు ముందుకు వేస్తామన్నారు పూర్ రిచ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి పేద వాడిని ధనికుడిగా చేయడమే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు అనంతరం నూతన సీసీ రోడ్డుకు భూమి పూజ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాబు జనసేన సమన్వయకర్త నరేష్ స్థానిక టిడిపి నేతలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# నేటి నుండి మండలం లో పల్లె పండుగ కార్యక్రమం

శాంతిపురం మండలం అక్టోబర్ 15 మనం న్యూస్: శాంతిపురం మండలం లోని 23 పంచాయితీలలో నేటి నుండి పల్లె పండుగ కార్యక్రమాన్ని గ్రామాలను అబివృద్ధి బాట పట్టించడానికే నిర్వహించినట్టు ఎంపీడీవో ప్రేమ్ రాజ్ కుమార్ తెలిపారు. గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం తలపెట్టిన పల్లెపండుగ కార్యక్రమం గ్రామగ్రామాన వేడుకగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులతో కలసి ఆయా గ్రామాల్లో ఉపాధి హామీ కింద పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేపట్ట ఉన్నట్టు తెలిపారు.పల్లె పండుగ కార్యక్రమం ద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రగతి పరుగులు తీస్తుందని అన్నారు. పల్లెపండుగ కార్యక్రమంతో గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ.4500 కోట్లను అభివృద్ధి పనులకు కేటాయించిందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవనకల్యాణ్ గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు.

### జన సైనికులు బాధితురాలికి

# 5వెలు రూపాయలు వితరణ




కావలి, మనం న్యూస్:తుఫాను ప్రభావంతో ఇల్లు మునకకు గురైన జానసేనా మహిళ వీరనారి కి ఆపార్టీ జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బయ్య 5వేల రూపాయలు వితరణ చేశారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర జనసేన పార్టీ టీట్కో చైర్మన్ మరియు నెల్లూరు జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాల మేరకు కావలి పట్టణంలోని బాలకృష్ణ రెడ్డి నగర్ లో నివాసముంటున్న జనసేన పార్టీ వీర మహిళ కోసూరి జ్యోతి పూరిల్లు తుఫాను ప్రభావంతో వర్షాల కారణంగా ఇంటిలోకి నీళ్లు వచ్చి మునకకు గురైంది. మంగళవారం ఆమె కుటుంబాన్ని సందర్శించిన వెంకట సుబ్బయ్య వివారు తెలుసుకున్నారు. తన పిల్లలు మరియు ఆమె తల్లి పెద్దావిడ కూడా ఆ నీటిలోనే రాత్రంతా ఉండవలసి వచ్చింది అని తెలిసి విచారం వ్యక్తం చేశారు. వారి పూరిల్లు కూడా ఉరుస్తుండటంతో చాలా ఇబ్బందులు పడటం జరిగినది అని తెలిపారు. అందువలన జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకటసుబ్బయ్య ఆ మహిళకు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో 16వ వార్డు ఇంచార్జ్ షేక్ జిలాని తదితరులు ఉన్నారు. ఇంకా కూడా ఎవరైనా జన సైనికులు, వీర మహిళలు ఆర్థిక సహాయం చేయదలచిన వారు ఈ ఫోన్ నెంబర్ 8 0 9 6 3 6 3 3 9 7 కు ఫోన్ చేసి సహాయం చేయవలసినదిగా కోరారు.

### అనుమానాస్పద స్థితిలో

# అక్కంబావిలో మృతదేహం

### మిస్టరీగా శ్రీకాంత్ మృతదేహం




కావలి, మనం న్యూస్: స్థానిక కావలి పాత ఊరులోని అక్కం బావిలో కోర శ్రీకాంత్ మృతదేహం అనుమానాస్పద స్థితిలో మంగళవారం స్థానికులు కనుగొన్నారు. ఈ మృతదేహం వెంగయ్య గారి పాలెం నివాసి కోర శ్రీకాంత్ అని నిర్ధారణ అయ్యింది.

మృతుడు ఎసి మెకానిక్ పని చేస్తుంటాడని తెలిసింది. మృతదేహంపై ఉన్న గాయాలను బట్టి ఎవరో కొట్టి చంపి బావిలో వేసినట్టు స్థానికంగా పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకున్న మృతుని తల్లి రోదిస్తూ అక్కడి జనం మధ్యలో తన బిడ్డకు ఆత్మహత్య చేసుకునే అవసరం లేదని, ఎవరో గాయపరిచి చంపి ఉంటారని బోరుమని విలపించడం చూపరుల కంటతడి పెట్టించింది. పోలీసులు మాత్రం మృతదేహాన్ని కి పోస్టుమార్టం అనంతరం ఆత్మహత్యగా అనుమనించినట్లు తెలిపారు. మృతుడు కోరా శ్రీకాంత్ కు వివాహమై ఒకటిన్నర సంవత్సరం అయి ఉంటుందని తెలిసింది. వివాద రహితుడుగా ఉంటాడని, ఆత్మహత్య చేసుకునే అంతటి సమస్యలు ఉన్న పరిస్థితి లేదు అని తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికి శ్రీకాంత్ మరనం అనుమానాస్పదంగా మారిందనే విమర్శలు వారి తల్లి నుంచి, బంధువుల నుంచి స్నేహితులు పలువురి నుంచి వినిపిస్తున్నాయి.

# అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

### ఉల్లాస్ కార్యక్రమాన్ని పక్కాగా అమలుచేయాలి
### నిరక్ష్యరాస్యులను అక్షరాస్యులుగాతీర్చిదిద్దడమే లక్ష్యం: జిల్లా కలెక్టర్ ఆనంద్



నెల్లూరు, మనం న్యూస్ : అక్షరాస్యతతోనే అన్ని రంగాలలో అభివృద్ధి సాధ్యమని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఉల్లాస్ కార్యక్రమానికి సంబంధించి జిల్లా స్థాయి అధికారులతో కలెక్టరేట్లోని తన చాంబర్లో మంగళవారం కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం అమలుకు జిల్లాకు 19,178 మంది నిరక్షరాస్యులను అభ్యాసకులకు తీర్చిదిద్దడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. 15 సంవత్సరములు పైబడి ఉన్న నిరక్షరాస్యులు అలాగే గతంలో మధ్యలో బడి మానేసినటువంటి వారు ఈ కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకోవచ్చన్నారు ఈ కార్యక్రమం ముఖ్యంగా స్వయం సహాయక బృందంలో ఉన్న చదువురాని మహిళలు, ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఆయాలు, వంట చేసేవారు, హెల్పర్లు అలాగే ప్రభుత్వ పాఠశాలలో రాత్రి వాచ్మెన్ గా పనిచేస్తూ చదువురాని వారి కోసం, అంగన్వాడీ కేంద్రాలలో పని చేసే నిరక్షరాస్యులైన ఆయాల కోసం రూపొందించబడిరదని చెప్పారు. ఇది చాలా మంచి కార్యక్రమం అని ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వ సంస్థలలో పనిచేసే చదువురాని వారు మొట్టమొదట చదువు నేర్చుకోవాలని తెలియజేశారు . ఈ కార్యక్రమం ఆరు నెలల పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమం ద్వారా ఫంక్షనల్ లిటరసీ, ఫైనాన్స్ లిటరసీ డిజిటల్ లిటరసీ మీద ఎక్కువ కేంద్రీకృతం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి సర్వే, మ్యాచింగ్ బ్యాచింగ్ ఈ నెల 24వ తేదీకి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అక్షరాస్యత కేంద్రాల నిర్వహణ కోసం అంగన్వాడీ కేంద్రాలను వినియోగించుకునేందుకు అనుమతి ఇవ్వవలసిందిగా పిడి ఐసీడీఎస్ ను ఆదేశించారు. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో పనిచేసే చదువురాని ఆయాలను, వంట చేసే వారిని, రాత్రి వాచ్మెన్లను గుర్తించి వారికి ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి చేకూర్చాలని జిల్లా విద్యాశాఖ అధికారిని కలెక్టర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో పిడి డిఆర్డిఏ నాగరాజ కుమారి, పిడి ఐసిడిఎస్ హేనాసుజన్, జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి సదారావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ లకు తెలియజేయండి: కలెక్టర్



నెల్లూరు, మనం న్యూస్: జిల్లాలోభారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సమస్యలు ఉంటే కంట్రోల్ రూమ్ లకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రజలకు తెలియజేశారు. భారీ వర్షాలు కురుస్తున్న ముందస్తు జాగ్రత్తల పైమంగళవారం పెన్నా బ్రిడ్జి క్రింద పడిన గండిని జిల్లా కలెక్టర్ ఆనంద్ మరియు జిల్లా ఎస్.పి కృష్ణ కాంత్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మరో 72 గంటల పాటు అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. జిల్లాలో ప్రజలందరూ అత్యవసరమైతే తప్ప బయట తిరగవద్దని ఆయన సూచించారు. జిల్లాలో కోస్తా తీర ప్రాంతాలకు సంబంధించి9 మండ లాలకు చెందిన 42 గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశామని ఆయన అన్నారు. మత్స్యకారులు చేపల వేటకు కుండా నిషేధించామని ఆయన చెప్పారు. పెన్నానది పాత బ్రిడ్జి క్రింద చేపట్టిన మరమత్తులను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా పెన్నా నది ప్రాంతంలో ఉన్న నివాసస్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ జిల్లాలో మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ఆయన తెలియజేశారు. జిల్లా ప్రజలందరూ కూడా భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలియజేశారు. భారీ వర్షాలు కురుస్తు న్నందున వాగులు, వంకల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. సోమశిల జలాశయం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలియజేశారు. భారీ వర్షాలను ఎదుర్కోవడానికి రెవెన్యూ, పోలీసు యంత్రాంగం సిద్ధంగా ఉందని ఆయన తెలియజేశారు. అనంతరం నెల్లూరు చెరువు అలుగును కలెక్టర్, ఎస్.పి పరిశీలించారు.

# పునరావాస కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయండి

### కమిషనర్ సూర్య తేజ




నెల్లూరు, మనం న్యూస్, (కార్పొరేషన్): నగరవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ఇబ్బంది పడకుండా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో 13 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి, బాధిత ప్రజలకు అన్ని సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని నగరపాల సంస్థ కమిషనర్ సూర్య తేజ తెలియజేశారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులతో మంగళవారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి ఆయన మాట్లాడారు. రెవెన్యూ విభాగం ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలలో ప్రజలకు తాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్లు, పారిశుధ్యం తదితర సదుపాయాలను కల్పించి అవసరమైన అన్ని చర్యలను ప్రణాళిక బద్ధంగా చేపట్టాలని సూచించారు. ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో జెసిబిల సహాయంతో నగర వ్యాప్తంగా జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత, ప్రధాన కాలువల ద్వారా వర్షపు నీటి పారుదలకు చేపట్టిన పూడికతీత పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నగరవ్యాప్తంగా ఉన్న పెద్ద హోర్డింగులను టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు గుర్తించి ప్రమాదకరమైన స్థితిలో ఉన్న వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని, ప్రాణ నష్టం జరగకుండా జాగ్రత్తలు వహించాలని సూచించారు. ప్రచారం కోసం వినియోగిస్తున్న ఫ్లెక్సీలు, పోస్టర్లు ఇతర హోర్డింగులు గుర్తించి వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. టౌన్ ప్లానింగ్ నిబంధనల మేరకు లేకుండా మురుగునీటి కాలువలపై నిర్మించిన రాంపులు, మెట్లు, ఇతర నిర్మాణాలను అవసరమైన చోట జెసి బి బ్రేకర్స్ ద్వారా పగులకొట్టి వర్షపు నీరు పారుదలకు ఎటువంటి అడ్డంకులను లేకుండా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. వెటర్నరీ వైద్యుని నేతృత్వంలో భారీ వర్షాలకు ఇబ్బంది పడుతున్న వీధి జంతువులను గుర్తించి వాటికి తగిన రక్షణ ఏర్పాటు చేయాలని, అవసరమైన వాటిని సురక్షిత ప్రాంతాలకు,పశుశాలలకు తరలించాలని కమిషనర్ సూచించారు. విద్యుత్ శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ నగర వ్యాప్తంగా వర్షాలకు దెబ్బతిన్న చెట్లు,చెట్ల కొమ్మలను తొలగించాలని కమిషనర్ హెల్త్ ఆఫీసరు, సిబ్బందిని ఆదేశించారు.

## వైసిపి నాయకులు క్రాంతి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి



నెల్లూరు, మనం న్యూస్: నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని 47వ డివిజన్ కుక్కల గుంటలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు క్రాంతి కుమారుడు.. మృతి చెందడంతో పార్థివ దేహానికి మంగళవారం నివాళులర్పించి వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. కుమారుడి మృతి పట్ల తలడిల్లుతున్న క్రాంతి కి చంద్రశేఖర్ రెడ్డి ధైర్యం చెప్పారు.క్రాంతి కుటుంబానికి భగవంతుడు మనో ధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని ఆశీర్వదించిన పురోహితులు




నెల్లూరు, మనం న్యూస్ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు విజయవంతమైన నేపథ్యంలో ఆలయ పురోహితుల ఆశీర్వాదాన్ని మంగళవారం నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి తదితరులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కోవూరు జనార్దన్ రెడ్డి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేవరపాలెంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### చేసిన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి




నెల్లూరు,మనం న్యూస్: నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని దేవరపాలెం గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. దేవరపాలెం గ్రామంలో 10 లక్షల రూపాయల నిధులతో డ్రైన్ పనులకు మంగళవారం శంకుస్థాపన టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వారం రోజులపాటు ఈ పల్లె పండగ కార్యక్రమం ఉంటుందని, నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 18 గ్రామాల్లో 2 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు,డ్రెయిన్లు మరియు మౌలిక వసతుల కల్పన కోసం కృషి చేస్తున్నాం అనిటిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు.


నెల్లూరు రూరల్ నియోజవర్గ అభివృద్దే లక్ష్యంగా నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పనిచేస్తున్నారు అనిటిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఎం.పీ.డీ.ఓ. శైలేంద్ర బాబు, టిడిపి నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, ఎం.పీ.పీ. బూడిద విజయ్ కుమార్ యాదవ్, శ్రీ వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, పద్మాకర్ రెడ్డి, నారాయణ రెడ్డి , ముత్యంశెట్టి శీనయ్య, తాటిపర్తి బాబు, ఏడుకొండలు, వెంకటేష్ మరియు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఫలితాలలో విజయ కేతనం ఎగురవేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు



కుప్పం అక్టోబర్ 15 మనం న్యూస్: వేంకటేశ్వర విశ్వవిద్యాలయం విడుదల చేసిన నాల్గవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో కుప్పం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్సిటీ స్థాయిలో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ వి. నారాయణ మూర్తి తెలియచేసారు.బీఎస్సీ లో అభిత 9.13, వెన్నెల8.85, జ్యోతి 8.09, చందన 8.60, దామిని 8.53,సంధ్య8.20,రమ్య8.01,కరుణశ్రీ8.74,పూర్ణిమ8.66, ఝాన్సీ 8.46,వందన8.09 గ్రేడ్ పాయింట్లు సాధించారు.అదే విధంగా బి.కాం లో వెంకటేష్8.39, సంధ్య 8.34, ఐశ్వర్య8.29 గ్రేడ్ పాయింట్లు సాధించారు.బి.ఏ లో భూమిక7.8, మేఘన 7.1 పాయింట్లు సాధించారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వి. నారాయణ మూర్తి,అధ్యాపకులు ప్రదీప్ కుమార్,రాజ్యలక్ష్మీ, చంద్రబాబు తదితరులు అభినందించారు.

## వైభవంగా అమ్మవారి విగ్రహ ప్రతిష్ట




మనం న్యూస్ సదుం అక్టోబర్ 15: చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలం ఊటుపల్లి పంచాయతీ పరిధిలోని పుట్టావారిపల్లెలో శ్రీ విరూపాక్షమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని గ్రామస్థులు అత్యంత వైభవంగా జరుపుకొన్నారు అదేవిధంగా మండలంలోని నడిగడ్డ పంచాయతీ పరిధిని %ంఎ% కాలనిలో శ్రీ మాతమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంభక్తి శ్రద్ధలతో నిర్వహించారు ఈసందర్భంగా ఆలయాల్లో గణపతి పూజ, స్వస్తి వాచనం, నవగ్రహ శాంతి హొమంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈకార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచులకు వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం.



బంగారుపాళ్యం. అక్టోబర్ 15 మనం న్యూస్.: చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఉదయం 10 గంటలకు ఆర్ జి ఎస్ ఏ కార్యచరణ ప్రణాళిక -2024 పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీధర్. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని 41.గ్రామ పంచాయతీలకు సంబంధించిన ఉప సర్పంచ్లు, గ్రామ వార్డు సభ్యులు సిబ్బంది ఈ ప్రణాళిక పైన రిసోర్స్ పర్సన్ లు ఈనెల 15, 16 తేదీల్లో శిక్షణ తరగతులు నిర్వహిస్తారని వారు సూచించే అంశాలను పూర్తిగా తెలుసుకొని క్షేత్రస్థాయిలో అమలు చేయాలని సూచించారు. అనంతరం ఆర్ జి ఎస్ ఏ కార్యచరణ ప్రణాళిక లో చేపట్టవలసిన అంశాల పైన రిసోర్స్ పర్సన్స్ వివరించారు. ఈ కార్యక్రమంలో41. గ్రామ పంచాయతీల ఉపసర్పంచులు వార్డ్ సభ్యులు కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్టోబరు 17న పౌర్ణమి గరుడ సేవ



తిరుమల,15అక్టోబర్,మనం ప్రతినిధి: తిరుమల శ్రీవారి ఆలయంలో అక్టోబరు 17న పౌర్ణమి గరుడసేవ వైభవంగా జరుగనుంది. ప్రతినెలా పౌర్ణమి పర్వదినాన టీటీడీ గరుడ సేవ నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా రాత్రి 7 నుండి 9 గంటల నడుమ సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామివారు గరుడునిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులకు దర్శనమిస్తారు.

## గల్లా అరుణకుమారి స్వీయ చరిత్ర పుస్తకావిష్కరణ...




చంద్రగిరి అక్టోబర్ 15 మనం న్యూస్ : చంద్రగిరి మాజీ శాసన సభ్యురాలు గల్లా అరుణకుమారి స్వీయ చరిత్రపై రూపొందించిన పుస్తక ఆవిష్కరణ మంగళవారం చంద్రగిరి మండల మాజీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మునిరెడ్డి చేతుల మీదగా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు దశాబ్దాల రాజకీయ జీవితంలో ఆమె చేసిన ప్రజా సేవలను కొనియాడారు. అవినీతి రహిత పాలనకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. అదేవిధంగా వైసీపీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు రాయల్ ఇన్ఫ్రాక్టర్ అధినేత చేగు ప్రశాంత్ గుప్తా మాట్లాడుతూ పార్టీలకతీతంగా అభిమానులు కలిగిన నాయకురాలు గల్లా అరుణకుమారి అన్నారు ఆమె స్వీయ చరిత్ర పుస్తక రూపంలో రాయడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఎస్ మస్తాన్, ఆదినారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండండి. తాసిల్దార్ సుధాకర్.

బంగారుపాళ్యం.తవణంపల్లి అక్టోబర్ 15 మనం న్యూస్. తవణంపల్లి మండలంలోని భారీ వర్షాల నేపథ్యంలో చెరువులు కుంటల వద్దకు ప్రజలు వేళ్ళ వద్దని తవణంపల్లి మండల తాసిల్దార్ సుధాకర్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం మధ్యాహ్నం 11 గంటలకు ఆయన మీడియాకు వెల్లడిస్తూ భారీ వర్షపు సూచనల నేపథ్యంలో తవణంపల్లి మండలంలో అధికారులు అన్ని రకాలైన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ వాగులు వంకలు, కుంటలు చెరువులు నదుల వద్దకు వెళ్లవద్దని సూచించారు. ముంపు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నట్టు వెల్లడించారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.